సాక్షి పల్నాడు

మంగళవారం । 11 । జూలై । 2023



పవిత్రోత్సవాలు ప్రారంభం

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి దేవస్థానంలో పవిత్రోత్సవాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి ఆకివీడుకు చెందిన భక్తులు సోమవారం రూ.1.65 లక్షలు విరాళంగా అందజేశారు.



రైతు వ్యధలకు అద్దం

విజయవాడకల్చరల్: డాక్టర్ వైఎస్సార్ కళా పరిషత్ ఆధ్వర్యంలో మొగల్రాజపురం సిద్ధార్థ అకాడమీలో నిర్వహిస్తున్న 43 వ జాతీయ సాంఘిక నాటికల పోటీలు సోమవారం ముగిశాయి.

న్యూస్‌రీల్

జిమ్నాస్టిక్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గం



గుంటూరు వెస్ట్ (క్రీడలు): జిమ్నాస్టిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్‌పీ ఆర్ విఠల్, ఎన్.సుబ్బారావులు ఎన్నికయ్యారని ఎన్నికల నిర్వహణ అధికారి ఎన్.సందీప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసరెడ్డి, షేక్ షాజియా తారాసుమ్, ఎం.విశ్వేశ్వరరావు, కోశాధికారిగా ఎస్వీ శివప్రసాద్‌తో పాటు ఆరుగురు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నికలు స్థానిక బీఆర్ స్టేడియంలో నిర్వహించామన్నారు. ఎన్నికల పరిశీలకునిగా ఒలింపిక్ అసోసియేషన్ నుంచి బడేటి వెంకటరామయ్య వ్యవహరించారన్నారు. చీఫ్ కోచ్ జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారని చెప్పారు.

ప్రకృతి వ్యవసాయంపై ఫ్రాన్స్ విద్యార్థుల అధ్యయనం




తాడేపల్లిరూరల్: ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేసేందుకు ఫ్రాన్స్ విద్యార్థులు సోమవారం కుంచనపల్లి విచ్చేశారు. ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల వద్ద నుంచి వారి అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం పెనుమాక గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి వెళ్లారు. ఈ సందర్భంగా డీపీఎం కె.రాజకుమారి రైతులతో సమావేశం నిర్వహించారు. ఫ్రాన్స్ విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయానికి, రసాయన వ్యవసాయానికి మధ్య ఉన్న తేడాలను, ఆదాయ, వ్యయాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తులలో నాణ్యత, నిల్వసామర్థ్యం తేడాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎంయు అదితి, గ్రామీణ వ్యవసాయ అధికారి సాయికృష్ణ, సుమ, రహేల్ పాల్గొన్నారు.

యార్డుకు 41,735 బస్తాల మిర్చి రాక



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 41,735 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 39,273 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నెంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.10,000 నుంచి రూ.23,800 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగి, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ.26,000 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.10,000 నుంచి 23,500 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ.10,000 నుంచి రూ. 26,000 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 14,234 బస్తాలు మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.

సాగర్ నీటిమట్టం వివరాలు



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 519.20 అడుగుల వద్ద ఉంది. ఇది 147.8214 టీఎంసీలకు సమానంగా ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 1,350 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.90 అడుగుల వద్ద ఉంది. ఇది 32.6709 టీఎంసీలకు సమానం.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి
- ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి రైతులకు పంట రుణాల చెక్కులు పంపిణీ
- అగ్రిల్యాబ్స్ పరిశీలన



డ్రిప్ ఇరిగేషన్ పరికరాల వాహనానికి పచ్చజెండా ఊపుతున్న మంత్రి గోవర్ధనరెడ్డి, పక్కన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అమరావతి: రాష్ట్రంలో రైతు రాజ్యం రావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా అమరావతి మండలం నరుకుళ్లపాడు, అమరావతి, పొందుగల, జూపూడి, అత్తలూరు గ్రామాలలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కలిసి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనుక్షణం రైతుల మేలు కోసం తపిస్తున్నారని, గత ప్రభుత్వాలు కనీసం పంటల బీమా కూడా అందించలేకపోయాయని మండిపడ్డారు. రైతులకు పంటల బీమాపై కనీసం అవగాహన కూడా కల్పించలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం అకాల వర్షాలకు నష్టం జరిగిగితే అదే సీజన్‌లో పంటల బీమా ద్వారా నష్టపరిహారం అందిస్తోందన్నారు. జిల్లాలో ఇప్పటికే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 25 గోడౌన్లు నిర్మించామని, మరో 11 గోడౌన్లు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు, స్ప్రేయర్లు కూడా ఆగస్టు చివరి నాటికి పంపిణీ చేస్తామన్నారు. డ్రిప్ ఇరిగేషన్ కోసం గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.800 కోట్లు అప్పు తీర్చడంతో పాటు క్రమం తప్పకుండా రైతులకు అవసరమైనవన్నీ అందిస్తున్నామన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు రూ.8.27 కోట్లు అందించామన్నారు. తొలుత నరుకుళ్లపాడు పీఏసీఎస్‌ను సందర్శించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి డిపాజిట్ల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం సొసైటీలోని సభ్యులకు రూ.2.29 కోట్ల విలువైన పంట రుణాల చెక్కులు అందజేశారు.

దేశానికే ఆదర్శం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేపడుతున్న సంస్కరణలతో మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి కాకాణి అన్నారు. అమరావతిలో అమరావతిలో సీడ్స్ టెస్టింగ్ సెంటర్, డీఎస్‌ఏ ల్యాబ్, ఫెర్టిలైజర్ టెస్టింగ్ సెంటర్, పెస్టిసైడ్స్ టెస్టింగ్ సెంటర్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలసి ఆయన సందర్శించారు. విత్తనాలు, ఎరువుల్లో నాణ్యతా ప్రమాణాలు, పరీక్షలు చేసే విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ ఎరువుల తయారీ, భూసార పరీక్షలు గురించి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విత్తనాల, ఎరువుల నాణ్యతా ప్రమాణాలు పెంచుతున్నామని మంత్రి కాకాణి తెలిపారు. 147 రూరల్ నియోజకవర్గాలకుగాను ఇప్పటికే 127 ల్యాబ్స్ ప్రారంభించామన్నారు. మిగిలిన 20 కూడా త్వరలో ప్రారంభిస్తామన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన డీఎస్‌ఏ ల్యాబ్, సీడ్స్ టెస్టింగ్ సెంటర్, ఫెర్టిలైజర్ టెస్టింగ్ సెంటర్, పెస్టిసైడ్ టెస్టింగ్ సెంటర్లు తాత్కాలిక భవనాల్లో నడుస్తున్నాయని వాటిని అవసరమైన అదనపు పరికరాలతోపాటు శాశ్వత భవనాల్లోకి మార్చబోతున్నామన్నారు. నకిలీ ఎరువులు, విత్తనాలు చెలామణి కాకుండా జిల్లాస్థాయిలో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలు ఇతర దేశాలను ఆకర్షించే స్థాయికి ఎదిగాయని వ్యవసాయం దండగ అన్న వ్యక్తి ఆర్బీకేలపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.



జూపూడి రైతు భరోసా కేంద్రంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న మంత్రి కాకాణి

డ్రిప్ ఇరిగేషన్ పరికరాల పంపిణీ..

మండల పరిధిలోని మల్లాది శివారు గ్రామమైన పొందుగలలో డ్రిప్ ఇరిగేషన్ కోసం రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లను మంత్రి కాకాణి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కలిసి పంపిణీ చేశారు. అనంతరం పొందుగల గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ప్రారంభించారు. అక్కడే రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు, స్ప్రింకర్లు, స్ప్రేయర్లు పంపిణీ చేశారు.

జూపూడిలో రైతుభరోసా కేంద్రం సందర్శన..

మండలపరిధిలోని జూపూడి ఆర్బీకేను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకరరావు సందర్శించారు. ఆర్బీకేలో రైతుల కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలను పరిశీలించారు. అన్నదాతలకు అన్నివేళలా అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జీడీసీసీ డైరెక్టర్ కోట హరిబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయించాలి

సమీక్షలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్, వేదికపై జేసీ శ్యామ్‌ప్రసాద్

నరసరావుపేట: పల్నాడు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాల పనులను నిర్దిష్ట కాల పరిమితి లోపే పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జిల్లా అధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రెవెన్యూ స్థలాల గుర్తింపు అంశాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, అన్నీ ప్రభుత్వ విభాగ శాఖల్లో ఎంపిక చేసిన పనులు, వాటికి సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని సత్వరం పూర్తి చేసే విషయంపై చర్చించారు. పెండింగ్ లేకుండా చూడాలని, బియాండ్ ఎల్ఎల్ఏలోకి వెళ్లకుండా శాశ్వత పరిష్కారం చూపించాలని, ఆన్‌లైన్‌లో సమస్యలను చూపకుండా చూడాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యార్థులు స్టూడెంట్ ఇన్ఫోలో ఎన్‌రోల్ అయ్యేలా అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. జగనన్న విద్యా కానుక పథకం కిట్ల పంపిణీ వంద శాతం పూర్తిచేయాలని, చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌పై ఆరా తీసి వెలెనెస్ సెంటర్ల నిర్మాణాలలో సమస్యలను ఇంజినీర్లను ప్రశ్నించారు. గృహ నిర్మాణశాఖ పథకం పనులకు సంబంధించి, జగనన్న పేదలందరికీ ఇల్లు పథకం ద్వారా జరుగుతున్న పనుల్లో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు, ప్రజలకు తప్పనిసరిగా ఉపాధి పనులు కల్పించాలని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల్లో నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు.

● ఆగ్రహజ్వాల



జనసేన అధినేత పవన్ కల్యాణ్ గ్రామ వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై జిల్లా వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమయ్యాయి. రాజుపాలెం మండలం రెడ్డిగూడెం బస్టాండ్ సెంటర్‌లో మాచర్ల-గుంటూరు రహదారిపై పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను వలంటీర్లు, నాయకులు దహనం చేశారు. పవన్ కల్యాణ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. - రాజుపాలెం

ఉద్యోగోన్నతి పొందిన టీచర్లు విధుల్లో చేరాలి

- విద్యార్థులను చైల్డ్ ఇన్ఫోలో నమోదు చేయాలి
- జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ



గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులందరూ సత్వరమే విధుల్లో చేరాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ పేర్కొన్నారు. ఆమె సోమవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తూ స్కూల్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులందర్నీ తక్షణమే విధుల నుంచి రిలీవ్ చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. రిలీవైన ఉపాధ్యాయులు ఉద్యోగోన్నతి ద్వారా పోస్టింగ్ పొందిన పాఠశాలల్లో విధుల్లో చేరాలని స్పష్టం చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 273 మందికి ఉద్యోగోన్నతి ధ్రువపత్రాలను జారీ చేశామని చెప్పారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరి వివరాలు చైల్డ్‌ఇన్ఫో సైట్‌లో ఖచ్చితంగా నమోదు కావాలని, ఈ విషయంలో ఎంఈఓలు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు మారిన విద్యార్థుల వివరాలను కొత్తగా చేరిన పాఠశాలల్లో నమోదు చేసి, డ్రాప్‌బాక్స్‌లను క్లియర్ చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రధానంగా ప్రైవేటు పాఠశాలల పరిధిలో వేర్వేరు పాఠశాలలకు వెళ్లిన విద్యార్థుల వివరాలు డ్రాపౌట్లుగా కనినిస్తున్న దృష్ట్యా, తక్షణమే సంబంధిత విద్యార్థులను చైల్డ్‌ఇన్ఫోలో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ పాఠ్య పుస్తకాల కోసం ఆన్‌లైన్‌లో ఇండెంట్ నమోదు చేసి, వాటిని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి దగ్గర ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు ఉండాలని స్పష్టం చేశారు.

అర్జీలకు సత్వర పరిష్కారం

- జగనన్నకు చెబుదాంలో 192 అర్జీలు స్వీకరణ
- స్వీకరించిన డెప్యూటీ కలెక్టర్ వసంత బాబు, డీఆర్ఓ వినాయకం



స్పందనలో అర్జీదారుల సమస్య తెలుసుకుంటున్న డెప్యూటీ కలెక్టర్, డీఆర్ఓ

నరసరావుపేట: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 192 దరఖాస్తులను అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంతబాబు అర్జీలు స్వీకరించారు. ఆ అర్జీలను ఆయా శాఖల అధికారులకు పంపిస్తూ తక్షణమే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ దారులకు గుంటూరుకు చెందిన జెట్టీ ఉమాశంకర్ ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నా బిడ్డ మరణానికి కారణమైన డాక్టర్‌పై చర్యలు తీసుకోండి..

స్వల్ప జ్వరంతో ఉన్న 10ఏళ్ల నా కుమారుడిని పట్టణంలోని ఒక ప్రైవేటు డాక్టర్ దగ్గరకు గతేడాది అక్టోబరులో తీసుకెళ్లగా ఆ డాక్టర్ ఇచ్చిన మందుల వలన రియాక్షన్ జరిగింది. అదేమని అడిగితే అతను గుండెకు రంధ్రం పడిందని తప్పుడు సలహా చెప్పి హైదరాబాదు వెళ్లాల్సిందిగా సూచించాడు. దీనిపై నేను హైదరాబాద్ వెళ్లి హాస్పిటళ్ల చుట్టూ తిరిగితే జ్వరానికి వాడిన మందుల కారణంగా ఊపిరితిత్తులు చెడిపోయాయని డాక్టర్లు స్పష్టం చేశారు. నా బిడ్డ మృతిచెందాడు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ను కలిస్తే ఆ డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వైద్యాధికారులు ఇప్పటి వరకు ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. నా బిడ్డను పొట్టనపెట్టుకున్న డాక్టర్‌ను, యాక్షన్ తీసుకోని వైద్యాధికారులపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయగలరు.

– షమీమ్ పర్వానా, ఆర్టీసీ కండక్టర్, నరసరావుపేట డిపో

పొలాలకు వెళ్లేందుకు దారి చూపించండి...



మా గ్రామం గుండా వెళుతున్న గుంటూరు–గుంతకల్ రైల్వే లైనుకోసం ప్రస్తుతం ఉన్న డొంకరోడ్డును మూసివేశారు. దీని వలన సుమారు 900 ఎకరాలకు వెళ్లేందుకు రైతులకు మార్గం లేకుండా పోయింది. ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటుచేసి రైతుల ఇబ్బందులు తొలగించండి.

– నల్లపాటి రామారావు, ఇ.వెంకటేశ్వర్లు, పలువురు రైతులు, జొన్నలగడ్డ, నరసరావుపేట మండలం

నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదజ్వరం!

- జూలై యాంటీ డెంగీ మాసం
- జిల్లాలో 54 డెంగీ కేసులు నమోదు
- మరో రెండునెలలు కేసులు పెరిగే అవకాశం
- ప్లేట్‌లెట్స్‌పై అపోహలు వద్దు



గుంటూరు మెడికల్: వర్షాకాలం వచ్చిందంటే పలు రకాల వ్యాధులు మనిషిపై దాడిచేసేందుకు సిద్ధంగా ఉంటాయి. వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది పలురకాల వ్యాధులను వ్యాపింపచేస్తాయి. దోమకాటుతో ప్రజలు పలు జ్వరాల బారి నపడే అవకాశం ఉంది. వాటిల్లో ముఖ్యంగా దోమకాటు ద్వారా సంభవించే డెంగీ జ్వరం. దీనిని సకాలంలో గుర్తించి చికిత్స తీసుకోకపోతే ప్రాణాలకే ప్రమాదం. వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కోసం ప్రతి ఏడాది జూలైను డెంగీ వ్యతిరేక మాసంగా ప్రకటించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

అవగాహన లేకపోతే ఇల్లు, ఒళ్లు గుల్లే...

కరోనా ప్రారంభమైనప్పటి నుంచి జ్వరం పేరు చెబితేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు. కరోనా ప్రారంభం కాకముందే డెంగీ జ్వరం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. పలువురు వ్యాధిపై అవగాహన లేకుండా సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మృతిచెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. డెంగీ జ్వరంపై ప్రజలకు అవగాహన లేకపోతే ఇల్లు, ఒళ్లు గుల్ల కావాల్సిందే. కొన్ని ఆస్పత్రుల్లో ప్లేట్‌లెట్స్ పేరిట జ్వర బాధితుల నుంచి రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. డెంగీపై కొద్దిపాటి అవగాహన కలిగి ఉండి కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే జ్వరం బారిన పడకుండా ఉండవచ్చు.

డెంగీ జ్వరం లక్షణాలు....

పగటి వేళల్లో కుట్టే ఎడిస్ ఈజిప్టి అనే దోమకాటు వల్ల డెంగీ జ్వరం వస్తుంది. జ్వరం వచ్చినప్పుడు వాంతులు, తలనొప్పి, కంటి గుడ్డు కదిలినప్పుడు నొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, వాంతి అయినట్లు భ్రాంతి కల్గటం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. ఒంటిపై ఎర్రటి గుల్లలు ఏర్పడి, ప్లేట్‌లెట్స్ తగ్గిపోయి ఒక్కోసారి రక్తస్రావం జరుగుతుంది. రక్తపరీక్ష చేసి ఎలీసా పద్ధతిలో డెంగీ జ్వరాన్ని నిర్ధారణ చేస్తారు.

దోమలు పెరిగే ప్రదేశాలు...

డెంగీ జ్వరాన్ని కలుగజేసే దోమలు మంచినీటిని నిల్వచేసే ప్రదేశంలో పెరుగుతాయి. వాడి పారేసిన వస్తువులు, నిలువ ఉండే నీటిలో దోమ పిల్లలు పురుగుల వలే కదులుతూ ఉంటాయి. నీటిని నిల్వచేసే డ్రమ్ములు, తొట్టెలు, రుబ్బురోళ్లు, వాడి పారేసిన టైర్లు, టీ కప్పులు, ప్లాస్టిక్ కప్పులు, వాడి పారేసిన కొబ్బరి చిప్పలు, బొండాలు, ఫ్రిజ్, ఎయిర్ కూలర్స్ వెనుక భాగాల్లో, పూల కుండీలు, ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి సంపుల్లో దోమ లార్వాలు పెరుగుతాయి.

జిల్లాలో బాధితులు...

జిల్లాలో 2017లో 686 మంది, 2018లో 240 మంది, 2019లో 969 మంది, 2020లో కోవిడ్ కారణంగా 57 మంది మాత్రమే డెంగీ జ్వరం బారిన పడ్డారు. 2021లో 447 మంది, 2022లో 168 మంది, 2023లో జూన్ వరకు 54 మంది డెంగీ జ్వరం బారిన పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటే మున్సిపాలిటీలు, గుంటూరు కార్పొరేషన్ పరిధిలోనే ఎక్కువగా కేసులు నమోదు అవుతున్నాయి. పెదకాకాని, చేబ్రోలు, తుళ్లూరు, మేడికొండూరు, ఫిరంగిపురం, గుంటూరు రూరల్‌లో 12 కేసులు, గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని స్వర్ణభారతినగర్, దాసరిపాలెం ప్లాట్స్, మంగళదాస్‌నగర్, ఎస్వీఎన్ కాలనీ, ఏటుకూరు, నగరంపాలెం, హౌస్సింగ్‌నగర్, ఆర్టీసీ కాలనీ, శ్రీనగర్, నల్లచెరువు, ఆర్.అగ్రహారం, హనుమాన్‌నగర్, తదితర ప్రాంతాల్లో 40 డెంగీ కేసులు, తెనాలి, మంగళగిరి మున్సిపాలిటీల్లో రెండు కేసులు నమోదయ్యాయి.

ప్లేట్‌లెట్స్‌పై అపోహలు వీడండి...



ఎలాంటి జ్వరం వచ్చినా ప్లేట్‌లెట్స్ తగ్గటం సహజం. అంతమాత్రానికే ఊరికినే రోగులు కంగారు పడకూడదు. సాధారణంగా రక్తంలో 2 లక్షల నుంచి 4.5 లక్షల ప్లేట్‌లెట్స్ ఉంటాయి. వీటి సంఖ్య 40 వేల కన్నా తక్కువగా ఉన్నప్పటికీ కూడా ఎలాంటి ప్రమాదం సంభవించదు. మూత్రంలో, కళ్లద్వారా రక్తం పడిపోతూ ఉంటే అప్పుడు మాత్రమే ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సి ఉంటుంది.

– డాక్టర్ నరేంద్ర వెంకటరమణ, జనరల్ ఫిజీషియన్ గుంటూరు

ఉచితంగా వైద్య సేవలు



జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగీ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నాం. ప్రైవేటు వైద్యులందరికీ డెంగీ కేసులు నిర్ధారణ జరిగితే సమాచారం ఇవ్వాలని, ప్లేట్‌లెట్స్ పేరుతో భయపెట్టవద్దని ఆదేశాలు జారీచేశాం. ప్రజలు జ్వరాలపై, ప్లేట్‌లెట్స్‌పై ఉన్న అపోహలు వీడి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

– డాక్టర్ అమృతలూరి శ్రావణ్‌బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, గుంటూరు

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి



అధికారులతో వీడియో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు వెస్ట్: చిన్నారులు, గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించి రక్తహీనతతోపాటు, ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి నిర్వహించిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో పేదలకు అత్యవసర చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. పాఠశాలల పిల్లల్లో రక్తహీనతను సమీక్షించి హిమోగ్లోబిన్ తగ్గకుండా చూసుకోవాలన్నారు. వసతి గృహాల్లో చిన్నారులకు రక్తశాతం పెంచేందుకు ఐఎఫ్ఏ మాత్రలు క్రమం తప్పకుండా ఇస్తూ పౌష్టికాహారంపై శ్రద్ధ వహించాలన్నారు. వర్షాకాలంలో సంభవించే నీళ్ల విరోచనాలు నివారించేందుకు కాచి చల్లార్చిన నీరు తాగడం, పరిసరాలు శుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలు ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవడం, రాత్రిళ్లు దోమతెరలు వాడడం చేయాలన్నారు. అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. మలేరియా, డెంగీ వ్యాధులపై నిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. దీంతోపాటు ఎన్‌సీడీ సర్వేను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో మధుమేహం, రక్తపోటు, కేసులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వృద్ధులకు డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కళ్లజోళ్లు పంపిణీ కార్యక్రమం, శుక్లాలు తీయించడం పూర్తి చేయాలన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్‌బాబు, డాక్టర్ రత్నమన్మోహన్, డాక్టర్ అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

రూ. 70 లక్షలతో జీజీహెచ్ గైనకాలజీ వార్డు ఆధునీకరణ



గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ గైనకాలజీ వార్డును రూ. 70 లక్షలతో ఆధునీకరించేందుకు సీఐఐ ప్రజారోగ్య అధికారులు సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్‌ను కలసి చర్చించారు. జూన్ 13న జీజీహెచ్ గైనిక్ వైద్య విభాగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీతో సీఐఐ ప్రజారోగ్య అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో భాగంగా సోమవారం డాక్టర్ కిరణ్ కుమార్‌ను కలసి గైనకాలజీ వార్డు ఆధునీకరణపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో సీఐఐ ప్రజా ఆరోగ్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ నిశాంత్ సాగర్, ప్రతినిధులు బి. శ్రీనివాస్ సతీష్, చంద్ర పట్నాయక్ పాల్గొన్నారు.

వైద్య పరికరాలు విరాళంగా..

ఆసుపత్రికి అవసరమైన పోర్టబుల్ ఆల్ట్రా సౌండ్ స్కాన్ పరికరం అందించాలని సీఐఐ ప్రతినిధుల్ని డాక్టర్ కిరణ్ కుమార్ కోరగా అందుకు వారు అంగీకరించారు. గర్భస్థ శిశువు గుండె మానిటరింగ్ చేసేందుకు సీటీజీ మిషన్లు నాలుగు ఇవ్వాలని కోరగా దానికి కూడా అంగీకరించారు.

బాధితుల అర్జీలపై తక్షణమే స్పందించాలి

- జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి
- ఎస్పీ కార్యాలయంలో స్పందనకు 54 అర్జీలు



ఎస్పీకి సమస్య విన్నవిస్తున్న ఫిర్యాదు దారులు

నరసరావుపేట: జగనన్నకి చెబుదాం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి 54 ఫిర్యాదులను స్వీకరించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుదారుని సమస్యపై శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలు విన్నవించుకునేందుకు విచ్చేసిన ప్రజలకు పట్టణానికి చెందిన సోము సాంబశివరావు ఉచిత అన్నదాన ఏర్పాటు చేయగా, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, అన్నదాన కార్యక్రమం ఆర్గనైజర్స్ బచ్చు వెంకట సత్యనారాయణ, ఇతర అధికారులు స్వయంగా భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్‌కే చంద్రశేఖర్, డీఎస్పీలు కేవీ మహేష్, పల్లపురాజు, బి.ఆదినారాయణ, దిశ డీఎస్పీ యు.రవిచంద్ర పాల్గొన్నారు.

బోరింగ్ వేయించుకొని డబ్బులు ఇవ్వట్లేదు

నరసరావుపేట మండలంలోని ఉప్పలపాడు ఎస్సీ కాలనీకి చెందిన మహిళ కోరడంతో ఇంటి వద్ద బోరింగ్ వేశాను. దీనికి రూ.51 వేలు ఖర్చు అయింది. ఆ ఖర్చులు ఇవ్వమని అడిగితే నీకు దిక్కున్న చోట చెప్పుకో మంటోంది. పైగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని బెదిరిస్తోంది. న్యాయం చేయాలని వినతి

–దుబ్బాక శ్రీనివాసరెడ్డి, సాయి శ్రీనివాస బోర్‌వెల్స్, నరసరావుపేట

దౌర్జన్యంగా స్థలాన్ని ఆక్రమించారు

రెంటచింతల గ్రామంలో ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు 11 సెంట్ల స్థలాన్ని వేలంలో స్థలం దక్కించుకున్నా. ఆ స్థలానికి ప్రహరీ నిర్మించాను. దీనిపై గ్రామానికి చెందిన ఆరుగురు దౌర్జన్యంగా ప్రహరీను పడేసి ఈ స్థలం మాది అని బెదిరిస్తున్నారు. వారి నుంచి రక్షణ కల్పించి నాకు న్యాయం చేయండి.

–ఓ కాంట్రాక్టర్, పిడుగురాళ్ల

చదువుతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

భారత క్రికెటర్ అంబటి రాయుడు



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న అంబటి రాయుడు

తాడేపల్లిరూరల్: విద్యార్థులు చదువుతో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని భారత క్రికెట్ అంబటి రాయుడు అన్నారు. సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లి గీతాంజలి స్కూల్ ఇన్వెస్టర్ డే సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అంబటి రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్ తరాలకు బాటలు వేస్తారని, తోటి వారికి సేవ చేయడం మన కనీస బాధ్యతగా వ్యవహరించాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో పూజలు

తాడేపల్లిరూరల్: భారత క్రికెటర్ అంబటి రాయుడు సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని సాయంత్రం కృష్ణాతీరంలో వున్న శ్రీ కోదండరామ అభయ ఆంజనేస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన రాకను పురస్కరించుకుని ఆలయ అధికారులు ఆయన ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి క్రీడాకారులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో అంబటి రాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ రూరల్ పరిధిలోని క్రికెటర్, అంబటి రాయుడు అభిమానులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, గృహసారథులు జెసియస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, యస్‌టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా వెంకటేశ్వరరావు (పండు) జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నబోతుల దుర్గారావు, యస్‌సి యస్‌టి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బిసి సెల్ అధ్యక్షులు దాసు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేకా వెంకట రామిరెడ్డి, తాడేపల్లి యువజన విభాగం కన్వీనర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అర్థరహితం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని



చిలకలూరిపేట టౌన్: పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు అర్థరహితమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తున్న వలంటీర్లపై బురదజల్లడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ వలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వ సేవలు అద్భుతంగా అందుతున్నాయని చెప్పారు. ఇది ఓర్చుకోలేక పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుండటం చూసి అర్థం లేని ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో తగిన ఫలితాన్ని అనుభవించక తప్పదని హెచ్చరించారు.

డ్రాగా ముగిసిన టెస్ట్ మ్యాచ్

- రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ సాధించిన అభినవ్
- ప్రకాశం జట్టుకు మూడు, పశ్చిమ గోదావరికి ఒక పాయింట్



సెంచరీ సాధించిన అభినవ్

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్–19 బాలుర టెస్ట్ మ్యాచ్‌లో భాగంగా ప్రకాశం, పశ్చిమ గోదావరి జట్లు మధ్య జరిగిన మూడు రోజుల టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. మూడో రోజు సోమవారం రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ప్రకాశం జిల్లా జట్టు 395 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టులోని ఎం.అభినవ్ రెండో ఇన్నింగ్‌లోనూ సెంచరీ సాధించి సత్తా చాటాడు. జట్టులోని కె.ఆనంద్ 88 పరుగులు, ఎస్.అఖిల్ 73 పరుగులు సాధించారు. పశ్చిమ గోదావరి బౌలర్లు జి.సి.సాయితేజ నాలుగు వికెట్లు, భోగరాజు సాయి సుమంత్ మూడు వికెట్లు, హర్షవర్ధన్ రెండు వికెట్లు సాధించారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన పశ్చిమ గోదావరి జట్టు మ్యాచ్ ముగిసే సమయానికి రెండు వికెట్లు నష్టానికి ఎనిమిది పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సాధించిన ప్రకాశం జట్టుకు మూడు పాయింట్లు, పశ్చిమ గోదావరి జట్టుకు ఒక పాయింట్ లభించాయి. మ్యాచ్‌ను ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు పర్యవేక్షించారు. కాగా, ఈనెల 12వతేది నుంచి ప్రకాశం, కృష్ణా జిల్లాల జట్ల మధ్య మూడో మ్యాచ్ జరగనుంది.

గ్రామ సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య



మృతురాలు కరిష్మా

రెంటచింతల: మండలంలోని పాలువాయిగేటు గ్రామ సచివాలయ ఉద్యోగి షేక్ కరిష్మా(23) సోమవారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని తుమృకోట గ్రామానికి చెందిన కరిష్మా వ్యవసాయ సహాయకురాలిగా విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై పాలువాయి గేటు గ్రామానికి వెళ్తోంది. యథావిధిగా సచివాలయంలోని పై అంతస్తులో ఉన్న గదిలోకి మధ్యాహ్న సమయంలో వెళ్లి తన వెంట తీసుకెళ్లిన పురుగుల మందును కూల్‌డ్రింక్(మాజా)లో కలుపుకుని తాగి తన కుటుంబ సభ్యులకు, తన తోటి ఉద్యోగులకు సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది. విషయం తెలుసుకున్న కింద గదులలోని ఉద్యోగులు పై నున్న గదితలుపులను పగుల గొట్టి లోపలకు వెళ్లే సరికి కరిష్మా పురుగుమందు తాగి ఉండటం గమనించి వెంటనే కంభంపాడుకు అక్కడ నుంచి మాచర్లలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కరిష్మా పరిస్థితి విషమించడంతో వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటలోని ఓ కార్పొరేటు ఆస్పత్రికి తీసుకువెళ్లగా అక్కడ మరణించినట్లు పోలీసులకు సమాచారం అందించారు. కరిష్మాకు తల్లిదండ్రులు, ఓ సోదరి ఉంది. తండ్రి మహమ్మద్ జానీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సయ్యద్ షమీర్ బాషా తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నేపాల్ వాసి మృతి

దుర్గి: మండలంలోని అడిగొప్పల గ్రామ శివారులోని పెట్రోల్ బంకు వద్ద ఆదివారం రాత్రి బైకు అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. ఓబులేశునిపల్లెలోని పల్నాడు పారా బాయిల్డ్ రైస్‌మిల్లులో కూలీలుగా పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన బర్మా(25) బైకు అదుపుతప్పి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి శంబుకు తీవ్ర గాయాలు కావటంతో అంబులెన్స్‌లో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

WANTED
Fresher / Experienced
BDS DOCTORS
To work at our Guntur & Bangalore Branches
Offers Best Package
Dr. Kiran's SMILE GROUP of Dental Hospitals Pvt Ltd
Andhra Pradesh | Karnataka | Kuwait
Contact 9866164447
md.smiledentalgroup@gmail.com

APSRTC
TENDER NOTICE
Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for 1) Renovation of Bus Station and Toilets at Lakkireddipalli, in Annamayya District 2) Construction of new Dispensary at Bus Depot Narasaraopet, Palnadu District 3) Raising of Flooring of existing Bus Station at Singarayakonda, Prakasam District. For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document down load Start Date & Time: 27.07.2023, 4.00 PM, Bid Submission Closing Date & Time : 08.08.2023, 4.00 PM. Further details: Ph. Nos: 9704514452/9959224686 (10.00 AM to 5.30 PM).
NIT No.13/CCE/APSRTC/2023-24, Dt.10.07.2023 Chief Civil Engineer, APSRTC, Vijayawada

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Victoria and TVS Paramedical College and in courses DMLT, DMIT, DANS, Dialysis, OT Catlab, Perfusion, Respiratory Therapy, Radio Therapy Courses 9848134028, 8332004478

REAL ESTATE

FLAT FOR SALE

■ అంకిరెడ్డి పాలెం మెయిన్ రోడ్ 2BHK 1105Sft Ready to Occupy 90Y, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్ నం॥ 8542822255

PLOT FOR SALE

■ ప్రకాశం జిల్లా, ముండ్లమూరు దగ్గర భూ చందనం ప్రాజెక్ట్‌లో 4సెంట్ల నుండి 22 సెంట్ల వరకు భూ చందనం ప్లాట్లు కలవు. సెంటు రూ.60వేలు. 12సం. తరువాత రూ.7,20,000/- రెసిడెన్షియల్ పరిధి కాబట్టి. 9390037605

■ అమరావతిరోడ్డు, గోరంట్ల మెయిన్‌రోడ్డుకు ఇన్నర్‌రింగ్‌రోడ్డుకు దగ్గర గజం 16వేలకే 348గ॥, ఈస్ట్‌ఫేస్ ప్లాట్ 4 కలవు. 40Ft Road 8502168848 (స్పాట్ రిజిస్ట్రేషన్)

TOLET

■ గుంటూరు లక్ష్మీపురం ఏరియాలో ప్రముఖ జ్యూయలర్ షోరూం ప్రారంభించేందుకు 3500-4000Sft గల 1st ఫ్లోర్, సెల్లార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కావలెను. 9490010684, 9493824148

■ గుంటూరు AT అగ్రహారం 7వలైను చివర 2BHK ఉత్తరం ఫేసింగ్ 1000Sft, 2nd ఫ్లోర్, లిఫ్ట్ కలదు. నగరంపాలెం,3వలైను,1వఫ్లోరు2BHKఉత్తరంఫేసింగ్ 1000BHKఇళ్ళుఅద్దెకు ఇవ్వబడును 9110843877

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) 9912105656

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 91699 22299

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) 90009 92521

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ 76508 91999

■ బంగారము బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ 81818 97978

WANTED

■ APSACS వారి సహకారంతో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ NGO నిర్వహించుచున్న HIV/AIDS ప్రివెన్షన్ ప్రాజెక్ట్ నందు సత్తెనపల్లి, నర్సరావుపేట, వినుకొండలో పనిచేయుటకు Outreach Workers కావలెను. Inter/ Degree కమ్యూనిటీ సర్వీసులో 10th, HIV/AIDS లేదా NGOలో పనిచేసిన అనుభవం, Ph: 9000329930, M:hocapsacstinrt@gmail.com చివరితేది: 15/7/23

■ గుంటూరు, బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీగార్డ్స్ M/F కావలయును. ఉచిత వసతి సబ్సిడీ భోజన సదుపాయం గలదు. వెంటనే సంప్రదించండి. 9848091341, 9966701327

■ గుంటూరు సిటీ గోరంట్లలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి పార్ట్‌టైమ్ టెలికాలర్స్ 9.30am-1.30pm, 3pm-7pm శాలరీ 4500/- & ఆయా, జూనియర్ అకౌంట్స్ స్టాప్‌జాయినింగ్. 8555045699, 8184955577

■ క్లాసు ఇంచార్జ్‌లు, హాస్టల్ ఇంచార్జ్‌లు, వార్డెన్స్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 10,000/- నుండి 18,000/- వరకు ఇవ్వబడును. ఉచిత భోజనము, వసతి కల్పించబడును. విద్యార్హతలు: ఇంటర్, డిగ్రీ, వయస్సు 23+ పనిచేయు స్థలం: మాస్టర్ మైండ్స్, 3/11 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్: 89784 80435

■ ప్రముఖ శామ్‌సంగ్ ఆథరైజ్డ్ మొబైల్ సర్వీస్ సెంటర్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, టెక్నీషియన్స్ స్త్రీ/పు కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు ఉడ్‌ల్యాండ్ పైన గుంటూరు. శా: 10k-15k, 8977589589, 9502797577

■ విజయ్ మార్కెటింగ్ నందు పని చేయుటకు యువతి/ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ ఉచిత వసతి+ భోజనం. సంప్ర: 7382712318

■ జాబ్స్ : డైలీ పేమెంట్ 400/- మార్కెటింగ్ బాయ్స్ కావలెను, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, టెలికాలర్స్ కావలెను. 89853 83633 / 89855 97933

■ B.Sc / M.Sc Micro Biology candidates required at micro lab, micro biology lab work. Sal:15000 on wards 6309377807

■ సూపర్‌వైజర్స్, క్వాలిఫైడ్ రిసెప్షనిస్ట్, వాచ్‌మెన్స్ కావలెను. అహల్య నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 9246427459

■ Wanted teachers for primary classes, P.E.T(English Medium) మరియు ఆయాలు కావలెను. Montessori E.M School, Nagarampalem, GNT. Ph. 8121400100

■ స్మైల్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(PRO) కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 8500451221

■ స్మైల్ డెంటల్ క్లినిక్స్ నందు పనిచేయుటకు లేడీ డెంటల్ చైర్ అసిస్టెంట్స్ కావలెను. బృందావన్ గార్డెన్స్, గుంటూరు. 8919067356

■ Wanted Computer Operator. Cont: Gunturuvari thota, Guntur 9848134028, 8332004478

■ గుంటూరు బస్టాండ్ దగ్గర ప్రముఖ సంస్థ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం.8–10 వేలు. సంప్ర॥ 8297923754

■ తెనాలి నటరాజ్ జ్యూవెలరిమార్ట్‌లో పనిచేయుటకు ఎకౌంటెంట్ కావలెను శాలరీ 25000/- + ఇన్సెంటివ్స్ సం॥ 99855 55605

■ అకౌంటెంట్ కావలెను: ఆడిట్ ఆఫీసులో 2 సం॥ల అనుభవం గలవారికి ప్రాధాన్యత, జీతం: 15000-20,000, గుంటూరు సిటీ. సంప్ర: 9888430163, kamepalliexports856@gmail.com

■ తెనాలి దగ్గర దుగ్గిరాల ప్రముఖ కాఫీ పరిశ్రమలో పనిచేయుటకు మగవారు కావలెను. వయస్సు: 19–40 సంవత్సరాల లోపు. ESI & PF & రూం + భోజన సదుపాయం కలదు. 8096162888, 98489 77494, 80961 61888.

■ Wanted Experienced Dedicated Teachers to teach 3rd to 7th (Maths & Social). GKR High School, A.T.Agraharam, Patabhipuram, GNT. Ph : 98850 28725, 99591 27256

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88854 86421.

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 35 లోపు వయస్సు, Bike is Must ఆకర్షితమైన జీతం + Petrol Allowances గుంటూరు, ఫోన్ : 9281152828

■ డ్రైవర్ కావలెను: ఓనర్ వద్ద కార్ నడుపుటకు 5సం॥ల అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. 35 లోపు వయస్సు, Bike is Must ఆకర్షితమైన జీతం+ Petrol Allowances గుంటూరు, ఫోన్ : 9281152828

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
97030 13015
97034 67843
92904 02000

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని కూలంకషంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దొరికిపోయిన పాత నేరస్తుడు

- హత్య కేసులో నిందితుడు నాలుగేళ్ల తరువాత అరెస్ట్
- వివరాలను వెల్లడించిన గుంటూరు సౌత్‌జోన్ డీఎస్పీ ఎండీ మహబూబ్ బాషా

ప్రత్తిపాడు: హత్య చేసిన నాలుగేళ్ల తరువాత నిందితుడు పోలీసులకు చిక్కాడు. నిందితుడికి కనీసం మొబైల్ ఫోన్ గానీ, ఆధార్ కార్డు గానీ లేకపోవడం, ఎలాంటి సాంకేతిక ఆధారాలు లభ్యంకాకపోవడంతో కేవలం నిఘా వ్యవస్థపై ఆధారపడి నిందితుడిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన ఇది. ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంటూరు సౌత్ జోన్ డీఎస్పీ ఎండీ మహబూబ్ బాషా కేసు వివరాలను వెల్లడించారు. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం గోళ్లపాడు గ్రామానికి చెందిన సాని వెంకటరావు 2019లో నవంబరులో కూలి పనుల నిమిత్తం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు వెళ్లాడు. భార్య సీతారావమ్మపై అనుమానంతో దారుణంగా హత్య చేసి పరారయ్యాడు. ఈ మేరకు కుమారుడు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే నిందితుడు మొబైల్ వాడకపోవడంతో పాటు తనకు ఆధార్ కార్డు కూడా లేకపోవడంతో పోలీసులు సాంకేతికంగా నిందితుడి ఆనవాళ్లను గుర్తించలేకపోయారు. ఇదే అదనుగా అప్పటి నుంచి నిందితుడు పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నాయి.

తాజాగా సౌత్‌జోన్ డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్తిపాడు సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు నిందితుడు పనులకు వెళుతున్నాడన్న అనుమానం ఉన్న తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, బనగానుపల్లె, మార్కాపురం, నరసరావుపేట ప్రాంతాల్లో గాలించారు. తన ఇంటి వద్ద కూడా మహిళా పోలీసులు, నిఘా వర్గాల ద్వారా ఓ కన్నేశారు. దీంతో ఎట్టకేలకు సోమవారం నిందితుడు ఇంట్లో ఉన్నాడన్న సమాచారం అందుకున్న ప్రత్తిపాడు పోలీసులు వెంకట్రావును అదుపులోకి తీసుకున్నారు. హత్య విషయమై విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు డీఎస్పీ ఎండీ. మహబూబ్ బాషా తెలిపారు. సమావేశంలో ప్రత్తిపాడు సీఐ ఎంవీ సుబ్బారావు, ఎస్ఐ డి.రవీంద్రబాబు పాల్గొన్నారు.

గంజాయి కేసులో నలుగురు అరెస్టు

- రూ.2 లక్షల విలువైన ద్విచక్ర వాహనం
- రూ.80 వేల విలువైన గంజాయి స్వాధీనం

మంగళగిరి: గంజాయి కేసులో నలుగురిని అరెస్ట్ చేసి వీరి వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన ద్విచక్ర వాహనంతో పాటు సుమారు రూ.80 వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ జేడీ మహేష్ చెప్పారు. నగర పరిధిలోని ఎస్ఈబీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇరువురు కుంచనపల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. వీరు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి ఒడిశాలో ఉన్న కొంత మంది గంజాయి స్మగ్లర్లతో పరిచయాలు పెంచుకున్నాడు. గంజాయిని ఏపీకి అక్రమంగా రవాణా చేస్తూ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిఘా పెట్టిన ఎస్ఈబీ అధికారులు మెరుపుదాడి నిర్వహించి వారిద్దరితోపాటు గంజాయి కొనుగోలు చేసిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 2.20 కిలోల గంజాయి, రూ.2 లక్షల విలువైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించిన ఎస్ఈబీ అధికారులకు విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడి పలువురు మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు గుర్తించడం జరిగిందని, వారిపై నిఘా ఏర్పాటు చేసి త్వరలోనే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈబీ ఈఎస్ అన్నపూర్ణ, సీఐ మారయ్య బాబు, ఎస్ఐ మల్లికార్జున్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో అన్ని పరీక్షలు ఉచితమే

డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో ప్రతిరోజూ అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 'కిట్‌లు లేవు... బయటే చేయించుకోండి'... అంటూ ఓ పత్రికలో వచ్చిన (సాక్షి కాదు) వార్త కథనాన్ని ఖండించారు. ప్రతిరోజూ ఓపీ విభాగంలో సెమి ఆటోమ్యాటిక్ మిషన్ ద్వారా 30 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. అందుబాటులో లేని పరీక్షలు ఆరోగ్యశ్రీ ఒప్పంద ల్యాబ్ ద్వారా 24 గంటలూ ఉచితంగా చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో సదరన్, గ్రీన్ యాపిల్ ఏజెన్సీల వారీ మిషన్‌లతో వైద్య పరీక్షలు కొంతకాలంగా చేస్తున్నట్లు వెల్లడించారు. సదరు కంపెనీ వారు మార్కెట్ రేటు కంటే అధిక ధరలతో కిట్‌లను విక్రయిస్తున్నారని వెల్లడించారు. యూనివర్సల్ మిషన్‌లు, యూనివర్సల్ కిట్‌లు ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంగళవారం నుంచి ఎమర్జెన్సీ వార్డులో 24 గంటల ల్యాబ్ మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ కిరణ్‌కుమార్ వెల్లడించారు.

ఉద్యోగం పేరుతో మోసగించాడు

- లక్షల్లో నగదు కాజేశాడు
- ఎస్పీకి విన్నవించిన బాధితుడు



బాధితుల సమస్యన్నాలకిస్తున్న జిల్లా ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్, పక్కన ఏఎస్పీ సుప్రజ

నగరంపాలెం: ఉద్యోగం ఇప్పిస్తానని తెలిసిన ఓ వ్యక్తి లక్షల్లో కాజేసినట్లు ఓ యువకుడు జిల్లా పోలీస్ స్పందనలో ఫిర్యాదు చేశారు. నగరంపాలెం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీఓ) ఆవరణలోని స్పందన హాల్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక–స్పందన (గ్రీవెన్స్) జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల అర్జీదారులు వచ్చారు. జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల బాధను ఆయన ఆలకించారు. ఫిర్యాదిదారుల ఎదుటనే సంబంధిత సబ్ డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులతో మొబైల్ ఫోన్‌లో/ జూమ్ ద్వారా ఎస్పీ మాట్లాడారు. స్పందన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏఎస్పీలు కె.సుప్రజ (పరిపాలన) ఎ.శ్రీనివాసరావు (క్రైం), డీఎస్పీలు బాలసుందర్ (ట్రాఫిక్), శ్రీనివాసరావు (డీసీఆర్‌బీ), కేసీహెచ్.రామారావు (దిశ), సుభాష్ (ఎస్‌బీ) కూడా అర్జీలు స్వీకరించారు.

ఉద్యోగానికై రూ.3.20 లక్షలు

ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నా. హైదరాబాద్‌లో పరిచయమైన వ్యక్తి మరో కంపెనీలో ఎక్కువ వేతనంతో కూడిన జాబ్ ఇప్పిస్తానని నమ్మబలికాడు. దీంతో అతనికి విడతల వారీగా రూ.3.20 లక్షలు చెల్లించా. సుమారు నెలన్నరలో ఉద్యోగం ఇస్తామని చెప్పి, ఇప్పటికి ఇప్పించలేదు. అదేమని అడిగితే నాపై బెదిరింపులకు పాల్పడుతున్నాడు. రూ.10 వేలకు కిరాయి హంతకులతో హత్య చేయిస్తానని హెచ్చరిస్తున్నాడు. అతనిపై చర్యలు తీసుకుని, డబ్బులు ఇప్పించాలని కోరుతున్నా.

–ఎ.రాజ్‌కుమార్, భావనగర్‌కాలనీ,పొన్నూరు.

లక్షలు కాజేశాడు..

ఆత్మకూరులో పెట్రోల్ బంక్ ఉంది. బంక్ నిర్వహణ పనులను తెలిసిన ఓ వ్యక్తి పర్యవేక్షించేవాడు. ఇటీవల రూ.95 లక్షల రుణం తీసుకున్నా. అయితే సదరు వ్యక్తి తమకు తెలియకుండా సుమారు రూ.85 లక్షల వరకు కాజేశాడు. దీనిపై అడిగితే తనపై పెట్రోలు పోసి నిప్పు అంటించేందుకు ప్రయత్నించాడు. బంక్ నిర్వహణ లెక్కలు పర్యవేక్షిస్తున్న తరుణంలోనే తనపై, సోదరుడు, తండ్రిపై హత్యాయత్నంకు పాల్పడ్డాడు. సదరు వ్యక్తిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. తమకు న్యాయం చేయగలరు.


– డి.హిమబిందు, ఉప్పలపాడు.

చర్యల్లేవు..

గత ఏడాది ఏప్రిల్‌లో ఓ మహిళ గర్భిణి ఆసుపత్రిలో చేర్పించగా, శస్త్రచికిత్స ద్వారా ఆడశిశువుని ప్రసవించింది. ఆమెకు జన్మించిన శిశువుని తెలిసిన మహిళలు తీసుకున్నారు. ప్రసవించిన మహిళకు, ఆసుపత్రి సిబ్బందికి వారు పైకం ముట్టజెప్పారు. అయితే సదరు మహిళలు ఆ శిశువుని సుమారు రూ.3 లక్షలకు విక్రయించారు. దీనిపై సొసైటీ నిర్వాహకురాలికి ఫిర్యాదివ్వగా పట్టించుకోలేదు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.

– సొసైటీ మహిళ.

టిప్పర్ ఢీకొని.. మహిళ దుర్మరణం



ఘటనా స్థలంలో రోదిస్తున్న మృతురాలి బంధువులు

అద్దంకి: బైకును టిప్పర్ ఢీకొట్టడంతో మహిళ అక్కడిక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని అద్దంకి– దర్శి రహదారిలోని కట్టకిందపాలెం సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు, స్థానికులు అందించిన వివరాలు... ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం నూజిళ్లపల్లి గ్రామానికి చెందిన విద్యారావు, భార్య స్వప్న(25) గ్రామం నుంచి బైక్‌పై అద్దంకి వచ్చారు. పట్టణంలో కావాల్సిన కూరగాయాలు, సరుకులు కొనుగోలు చేసి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈక్రమంలో బైక్ పట్టణ శివారులోని కట్టకిందపాలెం సమీపంలోకి రాగానే వెనుకగా వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీకొట్టడంతో స్వప్న అక్కడిక్కడే మృతి చెందింది. భర్త విద్యారావు గాయాలపాలయ్యాడు. మృతురాలికి ఇద్దరు చిన్నారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు అక్కడికి చేరుకుని విలపించారు.

బాధితుల ధర్నా, టైర్లు కాల్చివేత..

మహిళను అన్యాయంగా టిప్పర్ ఢీకొట్టిందంటూ మృతురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడకు వచ్చిన పోలీసులతో మాకు ఇక్కడిక్కడే న్యాయం చేయాలని కోరారు. అయితే అక్కడకు వచ్చిన ఓ కానిస్టేబుల్ మృతిరాలి బంధువులతో దురుసుగా మాట్లడడంతో మాకు ఇప్పుడే న్యాయం చేయాలని సీఐ, ఎస్ఐ ఇక్కడికి రావాలని మోటారు బైకులను రహదారికి అడ్డంగా పెట్టి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న సీఐ ఉమేశ్ ఘటనా స్థలానికి చేరుకుని మృతురాలి బంధువులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వారు వినలేదు. సీఐ సర్ది చెప్పడంతో శాంతించారు.